
ప్రజాశక్తి
మంగళవారం 9 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





దుకాణాలు తొలగింపు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసి ఉన్న షాపులను పరిశీలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వెంబడి షాపులను ఏర్పాటు చేయకూడదని, వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. 37వ డివిజన్ రాంనగర్ రెండవ వీధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలిం చేందుకు పర్యటించారు. అనంతరం ఎం.జి.బి మాల్ రోడ్డు పరిసర ప్రాంతాలలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత గ్యాంగ్ వర్క్ పనులను పర్యవేక్షించారు.



ఇది వ్యాపారుల అడ్డా..!

-ట్రాఫిక్ పోలీసులకు నో ఎంట్రీ
-అధికార పార్టీ నేతల హుకుం..
-ఫుట్‌పాత్ రోడ్డు ఆక్రమణ
-పాదాచారుల తిప్పలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగర అధికారపార్టీ నేతలు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. వ్యాపారులు వ్యాపారం చేసుకోవాలి. పది మందికి జీవనోపాధి కల్పించాలి. ప్రజలకు అనుకూలంగా ఉండాలి. నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, మైపాడు రోడ్డు, స్టోన్ హౌస్ పేట.. ఒక్కటేమిటి ఎక్కడా ట్రాఫిక్ సక్రమంగా లేదు. నిత్యం నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాలతో బయటకు రావాలంటే ట్రాఫిక్‌తో విసిగి వేసారి పోతున్నారు. ఒకప్పుడు నెల్లూరు ట్రాఫిక్ బాగుండేది. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్ల మార్జిన్‌లో వాహనాలు నిలుపుదల చేయడం, ట్రాఫిక్ వాహనాలు రోజూ వివిధ రోడ్లపై తిరిగేవి. ట్రాఫిక్ పోలీసులు కుయ్... కుయ్ అంటూ చక్కర్లు కొడుతూ కొంత అవేర్‌నెస్ కల్పించారు.ట్రాఫిక్ పోలీసులంటే కొంత భయంతో నడుచుకునేవారు.

రాజకీయ నాయకులు ప్రతీదీ ఓట్లతో చూస్తున్నారు.. ప్రజలు ఎమైపో యినా పర్వాలేదు..మళ్లీ ఎన్నికల్లో నాలుగు ఓట్లు వస్తే చాలు అన్న చందంగా నెల్లూరు నగర అధికారపార్టీ నేతలు తయారయ్యారు. కోట్ల రూపాయలు ప్రజా ధనం ఖర్చుపెట్టి చిల్డ్రన్స్ పార్కుతోపాటు, నగరంలోని అనేక ప్రాంతాల్లో ఫుట్ పాత్‌లు నిర్మించారు. అందమైన సిమెంట్ రోడ్లు నిర్మించారు.. ఇవి ప్రజలకు కాదు. ఇక్కడ వ్యాపారులు చేసే వ్యక్తులకు మాత్రమే.. ఫుట్‌పాత్ కాస్త ఫుడ్ పాత్‌గా మార్చేశారు.. ఒకప్పుడు ఇక్కడ ట్రాఫిక్ పోలీసు క్రమబద్ధీకరిస్తుండగా ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. నెల్లూరు నగర అధికారపార్టీ నేతల ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసులు కన్నెత్తి చూడడం లేదు. దీంతో రోడ్లు మొత్తం ఆక్రమించి వ్యాపారాలు సాగి స్తు న్నారు. ఐదడుగుల ఫుట్‌పాత్.. 20 అడుగుల రోడ్డు తమ సొంత స్థలంగా భావించి వ్యవహరిస్తున్నారు..

ఇది వ్యాపారుల అడ్డా..!

నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు అంత్యంత వేగవంతంగా అబివృద్ధి చెందుతోంది. నిత్యం వేలాది మంది పిల్లలు, తల్లిదండ్రులు చిల్డ్రన్స్‌పార్కుకు వస్తుంటారు. మెడికవర్, అపోలో వంటి ఆసుపత్రులు ఇక్కడే ఉన్నాయి. ఈ ప్రాంతంలో వేలాది మంది ప్రజలు నివాసముం టున్నారు. 2018లో అప్పటి మంత్రి పి.నారాయణ ఈ ప్రాంతంలో రూ. కోట్లు ఖర్చుపెట్టి ఫుట్‌పాత్‌లు కట్టించారు. ఆ తర్వాత 60 అడుగుల సిమెంట్ రోడ్లు నిర్మాణం జరిగింది. గతంలో వ్యాపారులు తమ వ్యాపారాలు ఫుట్‌పాత్ వరకు చేసుకునేవారు. మరో ఐదు అడుగుల వరకు ముందుకొచ్చేవారు. గత ప్రభుత్వంలో ఫుట్‌పాత్ వరకే వ్యాపారాలు చేసుకోవాలని, పాదాచారులకు ఇబ్బంది పెట్టొద్దని చెప్పడంతో పాటు, ట్రాఫిక్ పోలీసులు నిరంతర పర్యవేక్షణ ఉండేది. ట్రాఫిక్ ట్రక్కులు, పోలీసులు, నిత్యం ఇక్కడ తిరిగేవారు. ఇప్పుడు ఇక్కడ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అధికారపార్టీ నేతల ఆదేశాలతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఫుట్‌పాత్ ఎప్పుడో ఆక్రమణకు గురైంది. ఇది కాకుండా మరో 20 అడుగుల రోడ్డును అడ్డగించారు. స్కూటర్లు, కార్లు రోడ్లపై పెడుతుండడంతో ఈ ప్రాంతంలో బస్సులు, కార్లు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాయి. కొందరు అధికారపార్టీ నేతలు ఆదేశాలు జారీ చేయడంతో వ్యాపారులు తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరి స్తున్నారు. వ్యాపారాలు చేసుకోవడం తప్పుకాదు. ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌ను ఫుడ్‌పాత్‌గా మార్చేశారు. సిమెంట్ రోడ్లు ఆక్రమించేశారు.ప్రతి నిత్యమూ పాదాచారులు, ప్రజలు ఇబ్బందులు పడు తున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు..



చిల్డ్రన్స్ పార్కు రోడ్డులో రోడ్డును ఆక్రమించిన వ్యాపారులు

ట్రాఫిక్ పోలీసులకు నోఎంట్రీ..

నగర అధికారపార్టీ నేతల ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసులు ఇక్కడకు వెళ్లాలంటే భయపడిపోతున్నారు. "వారంతా మావాళ్లు ,, వారు ఎలాగైనా వ్యాపారులు చేస్తారు. ఒక్క పోలీసు అక్కడకు వెళ్లవద్దు." అంటూ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ విషయం తెలిసిన వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులు చిల్డ్రన్స్‌పార్కు రోడ్డుకు వెళ్లాలంటే హడలిపోతున్నారు. " సార్ ఫోన్ చేసి తిడుతున్నారు. ఒక్క కేసు రాసినా, ఒక్క బెంచి తీసినా, ఫొటో తీసినా ఒప్పుకోవడం లేదు " అర్థం చేసుకోండి . లేదంటే ఇక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తా మంటున్నారు. మాకెందుకు సార్ అంటూ ట్రాఫిక్ పోలీసుల దీనస్థితి కనిపిస్తోంది. ప్రజలకన్నా అధికారపార్టీ నేతలకు వ్యాపారులే ముఖ్యం కావడం పట్ల జనం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కొందరు నేతలు నెలమాముళ్లు తీసుకుంటున్నారనే విమర్శ లున్నాయి.

అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ఆదేశాల మేరకు తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇతర అధికారులతో కలిసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 515 అర్జీలు అందాయి. డిఆర్‌ఓ విజయ్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, డి పి ఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పిడి గంగా భవాని, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్ ఉన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 109 ఫిర్యాదులు స్వీకరించామని, ఈ ఫిర్యాదలన్నింటిపై విచారణ చేపట్టి బాధితులకు చట్టపరమైన న్యాయం చేస్తామని ఎస్‌పి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరిం చాలని ఆదేశిం చామన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు జరపకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో నిర్వహించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరి స్తామని, అక్రమ నిర్మాణాలను తొలగి స్తామని స్పష్టం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు పాల్గొన్నారు.

ఇమామ్‌లకు వేతనాలు అందజేయాలి

ఇమామ్, మౌజాన్ లకు వేతనాలు అందించాలని కోరుతూ, మైనార్టీ నాయకులు, ఇమామ్, మౌజాన్లు, జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా నికి ముస్లిం మైనార్టీ నాయ కులు, ఇమామ్, మౌజాన్లు, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నగర వైసిపి ఇన్‌ఛార్జి , ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖ ర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు, ఇమామ్, మౌజాన్లు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శ్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించండి..

చంద్రబాబునగర్, శ్రామిక నగర్ , నక్క గోపాల్ నగర్ , కుమ్మరిగుంట కాలనీ, వల్లూరమ్మ కాలనీ ప్రాంతాలలోని సర్వేనెంబర్ 2232-2235 మూడు ఎకరాల భూమిని కొంత మంది భూ బకాసురులు కబ్జాచేసేందుకు కుటిల ప్రయత్నం చేస్తున్నారని టీఎన్‌ఎస్‌ఎఫ్ రూరల్ అధ్యక్షుడు ఆషిక్ అలీ ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్

పాత పద్ధతిలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

గతంలో వలే వాహనాలకు ఆర్‌టిఏ అధికారుల పర్యవేక్షణలో ఫిట్నెస్ సర్టిపికేట్లు అందజేయాలని రవాణా రంగం జిల్లా కార్యదర్శి కె.సురేష్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు కార్మిక సంఘాల నాయకులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం కె.సురేష్ జిల్లా ఆటో కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం వి రాజా మీడియాతో మాట్లాడారు. టాక్సీ యూనియన్ వెంకటేశ్వర్లు , ట్రక్ అండ్ గూడ్స్ యూనియన్ గయాజ్ భాయ్ అంబులెన్స్ వర్కర్స్ యూనియన్ శివ ,నగర, రూరల్ ఆటో యూనియన్ నాయకులు పెంచలయ్య రవీంద్ర లక్ష్మీపతి,ఎం. సుధాకర్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయులు

ప్రభుత్వ రంగ బ్యాంకును ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర నియోజకవర్గ పరిధిలోని 53,54 డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కార్పోరేషన్ కార్యాల యంలో కమిషనర్ వై.ఓ నందన్‌ను సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో ఆయా డివిజన్ ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేశారు. లక్షకు పైగా జనాభా కలిగి ఉన్న తమ ప్రాంతంలో ఆర్థిక లావాదేవీల నిమిత్తం ప్రభుత్వ బ్యాంకు లేకపోవడం దురదృష్టకరమని, తమ ప్రాంతంలో పొదుపు గ్రూపులు, మరి కొంత మంది ఉద్యోగస్తులు ఉన్నారన్నారు. స్పందించిన కమిషనర్ బ్యాంకు ఏర్పాటుకు తగిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, కత్తి పద్మ, షేక్ జాఫర్ శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు రెడ్డి స్థానిక నాయకులు షేక్ షకీలా,ఎం భార్గవి,లక్ష్మీ, ఖాదరమ్మ,ఐ. విజయలక్ష్మి,షబ్బీరా, నాగేశ్వరమ్మ, రాజేశ్వరి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కమిషనర్‌తో చర్చిస్తున్న సిపిఎం నాయకులు

వైద్య పరికరాలపై జిఎస్‌టి రద్దు చేయాలి

ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి -నెల్లూరు : అనారోగ్యానికి గురైన వారికి వైద్యచికిత్సల నిర్వహించే సమ యంలో వినియోగించే మందులు, పరికరాలు, ఇతర ఆరోగ్య సంరక్షణ పరికరాలపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి నుంచి మినహాయింపు ఇస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన చేయాలని కోరుతూ ప్రజారోగ్యవేదిక రాష్ట్ర కమిటీ ఫ్యాక్స్ ద్వారా అత్యవసర అభ్యర్ధనను పంపించిందని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టరు ఎం.వి రమణయ్య, టి కామేశ్వరరావులు సోమవారం ఒక ప్రకటలో తెలిపారు. మందులు, వైద్య పరికరాలు విలాస వస్తువులు కాదని, ప్రజలు తమ ప్రాణాలను రక్షించుకొనేందుకు మాత్రమే వినియోగించివన్నారు. ప్రమాద వశాత్తు ప్రమాదాలకు గురైన వారు వైద్య పరీక్షలు నిర్వహించుకొనే సమయంలో పరికరాలను వాడుతారన్నారు. అనారోగ్యానికి గురై ప్రాణాలను కాపాడుకొనేందుకు మాత్రమే మందులు వినియోగిస్తారని, వ్యాధి నిర్ధారణకు పరికరాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వినియోగించే ప్రతి వస్తువుపై, మందులపై జిఎస్‌టిని ఎత్తివేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

యథేచ్ఛగా గ్రావెల్ అక్రమ తరలింపు

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి- గుడ్లూరు

గుడ్లూరులో కొంత మంది ప్రయివేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న వెంచర్లకు గుడ్లూరులోని పెద్ద చెరువు నుంచి భారీ ఎత్తున గ్రావెల్ తరలిస్తున్నారు. గత ఐదు రోజులుగా రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ తంతు సాగు తోంది.చెరువులో ఉన్న ఎర్ర గులక మట్టిని భారీ ఎత్తున తరలించడంవల్ల చెరువు ఆయకట్టు భూములకు సాగునీరు అందకుండా వెళ్లే ప్రమాదం ఉందని రైతులు చెబు తున్నారు. కందుకూరుకు చెందిన బడా బాబులు కొందరు గుడ్లూరు దగ్గర విద్యుత్ కార్యాలయం దగ్గర, గుడ్లూరు - కందుకూరు ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న రైతులకు చెందిన ఎనిమిది ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసి వెంచర్లు ఏర్పాటు చేశారు. ఈ వెంచర్లలో భారీ ఎత్తున ఎర్రగులక మట్టి తరలించి ప్లాట్లు ఏర్పాటు చేసి కొనుగోళ్లకు సిద్ధం చేశారు. రోజుకు సుమారు 1000 టిప్పులు చొప్పున ఇప్పటి వరకు 5వేల ట్రిప్పులు చెరువు మట్టి తరలించినట్లు ఆయకట్టు రైతులు తెలిపారు. గుడ్లూరు - చెమిడిదిపాడు మధ్యలో ఉన్న దూలాలు చెరువు నుంచి కూడా గ్రావెల్ తరలిస్తున్నారు. సాధారణ రైతులు ఒకటి రెండు ట్రిప్పులు మట్టి తరలిస్తే అప్పటికప్పుడు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్న అధికారులు ఈ విధంగా రేయింబవళ్లు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తకపోవడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.



ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తున్న దృశ్యం

గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలి : రైతు సంఘం

గ్రావెల్ అక్రమ తరలింపుపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు దామ కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రావెల్ తరలింపు వల్ల ఆయుకట్టు భూమికి నీరందకుండా పోతుందనే రైతుల ఆవేదనను అధికారులు పరిగణలోకి తీసుకోవాలని, వెంటనే గ్రావెల్ అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

11,12 తేదీల్లో విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని ప్రభుత్వ ప్రయివేట్ మోడల్ స్కూల్, కెజిబీవీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే 9,10,11,12వ తరగతి విద్యార్థులకు ఈనెల 11, 12 తేదీల్లో జిల్లా విద్యా శిక్షణ సంస్థ మైనంపాడులో మ్యూజిక్, డ్యాన్స్ థియేటర్ ఆర్ట్స్, ట్రెడిషనల్, స్టోరీ టెల్లింగ్ మెథడ్స్ విజువల్ ఆర్ట్స్ తదితర పోటీలు జరుగునని మైనంపాడు డైట్ కళాశాల లెక్చరర్ సంగా మహేంద్ర తెలిపారు. స్థానిక ఎంఆర్‌సిలో సోమవారం ప్రభుత్వ పాటశాలల ప్రధానోపాద్యాయులతో సమా వేశం జరిగింది. పోటీ లకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఎంఇఒలు మాల్యాద్రిరెడ్డి, మల్లికార్జు నరావు, వలేటి వారిపాలెం హైస్కూల్ హెచ్‌ఎం కమల్ కుమార్, పోకూరు హైస్కూల్ హెచ్‌ఎం రవీంద్ర, కేజీబీవీ ప్రిన్సిపల్ గోవర్ధని, చుండి మోడల్స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



నేడు మారథాన్ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు :హెచ్ఐవి నివారణ కార్యక్రమంలో భాగంగాకలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ,వైద్య ఆరోగ్య శాఖ,స్పోర్ట్ అథారిటీ, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 5 కిలోమీటర్ల పరుగు పందెం (మారథాన్) నిర్వహించనున్నట్లు జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి ఖాదరవల్లి తెలిపారు. సోమవారం ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

12న 'చలో కలెక్టరేట్'

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12న పిడిఎస్‌యు ఆధ్వర్యంలో 'చలో కలెక్టరేట్ కారక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం ఆ సంఘం నాయకులు విఆర్‌సి సెంటర్‌లో చలో కలెక్టోరేట్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు పూర్తి కావస్తున్నా హామీలు అమలుకు నోచుకోకపోవడం దారుణ మన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్కే షారుఖ్. టౌన్ అధ్యక్షులు కే ఆశీర్వాదం. సభ్యులు. చరణ్. సాయి.తాహిర్.హర్ష. తదితరు విద్యార్థులు పాల్గొన్నారు

యూరియా వాడకం తగ్గించాలి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :పంటలకు యూరియా వాడకాన్ని అధికంగా వాడొద్దని వ్యవసాయ శాఖ ఎఒ శేషారెడ్డి తెలిపారు.మండలంలోని చిన్న అమ్మపాలెంలో సోమవారం అదికమొత్తంలో యూరియా వినియోగంపై అవగాహన కార్యక్రమ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఒ శేషారెడ్డి మాట్లాడుతూ పంటలపై యూరియా అధికంగా వినియోగిస్తే కలిగే నష్టాలను వివరించారు. భూమిలో అధికంగా యూరియా వినియోగిస్తే భూమి నిస్సారం అవుతందని తెలిపారు. మొక్కలు పెలుసుబారి చీడపీడలు పెరుగుతుందని తెలిపారు. నేలలో ఉండి పం టలకు మేలు చేసే సూక్ష్మజీవులు తగ్గిపో తాయని తెలిపారు. రైతులకు పిడిఎంఎస్ కిట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ చిన్నిబోయిన ఓబులకొండయ్య, సిబ్బంది రఘు వీరియాదవ్, హరికష్ణ రెడ్డి ఉన్నారు.



పల్లెలో బెల్ట్ షాపుల దందా..!

క్వార్టర్ బాటిల్‌కు రూ.50 అదనం - ఎక్సైజ్ అధికారుల మొద్దునిద్ర

సైదాపురం మండల బెల్ట్ షాపులు దందా కొనసాగుతోంది.. మండల పరిధిలోని లైసెన్స్ మద్యం షాపులు వద్దే బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై అదనంగా రూ.30 నుంచి రూ. 50 చొప్పున బెల్ట్ షాపులు నిర్వాహకులు దోచుకుంటున్నారు. మండలంలోని పల్లెల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులకు తెలిసినా మాముళ్లకు అలవాటు పడి చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. మద్యం ఇంటి వద్దకే తెచ్చి ఇస్తుండడంతో మందుబాబులు మరింత ఎక్కువ తాగేస్తున్నారు. కుటుంబాలకు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి.

ప్రజాశక్తి-సైదాపురం :సైదాపురం మండల పరిధిలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా కొన్ని గ్రామపంచాయతీలలో ఒక్కొక్క వీధికి ఒకటి, రెండు బెల్ట్ షాపులు చొప్పున ఉన్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాలు అధికంగా జరగడంతో మందుబాబులకు అడ్డాగా మారాయి. ఉదయం రాత్రి తేడా లేకుండా మద్యం అమ్మకాలు జోరుగా సాగడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతుంది నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకొచ్చి ఎంఆర్‌పి ధరకే విక్రయించేలా, కల్తీ మద్యం అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండాపోతుంది. ఫలితంగా వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా, కొనసాగుతోంది ఎనీ టైమ్ మద్యం గ్రామాల్లో అనాధికారికంగా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాల్లో కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటుపడి కనీసం కూలి పనులకు పోకుండా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. మండలంలోని లైసెన్స్ మద్యం షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకొని వెళ్లి ఒక మద్యం బాటల్ పై ఎంఆర్‌పి కంటే రూ.50 అదనంగా వసూళ్లు చేస్తున్నారు. సంబంధిత అధికారులు వసూళ్ల మత్తులో ఉండటంతో పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రతి ఒక్క వీధికి ఒక బెల్ట్ షాప్ ఉండడంతో మహిళలు భయాందోళనకు గురవు తున్నారు.ప్రజల ఆరోగ్యం యువతరానికి ముప్పుగా మారిన ఈ బెల్ట్ షాపుల పై పోలీసులు పట్టిం చుకోకపోవడం దారుణమని తక్షణమే అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నియంత్రించాలని మండలంలోని ప్రజలు మహిళలు కోరుతున్నారు.



ఎక్సైజ్ అధికారుల మొద్దు నిద్ర..!

ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ సర్కిల్ అధికారిని వివరణ కోరేందుకు ప్రజాశక్తి విలేఖరి అనేకసార్లు ఫోన్ లో ప్రయత్నించినా సంబంధిత అధికారి స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది .ఇప్పటికే మామూళ్ల మత్తులో మునుగుతున్నారు. ప్రజా శ్రేయస్సు మరిచి ఉద్యోగ బాధ్యతలు పక్కన పెట్టీ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న కొందరు ఎక్సైజ్ అధికారుల తీరు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. దీంతో పాటు మద్యం అక్రమ అమ్మకాలతో ప్రశాంతమైన పల్లెటూర్లలో ఏరులై పారుతున్న మద్యం వలన ఎన్నో సామాన్య కుటుంబాలు రోడ్డున పడేందుకు ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కారణం అని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. కలెక్టర్ సైతం సామాన్య ప్రజలు ఫోన్ చేస్తే ఆన్సర్ ఇస్తున్నా ఎక్సైజ్ శాఖ లో కొందరు అధికారులు మాత్రం అవినీతి లో కూరుకు పోయి కనీసం ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు ఫోన్ చేసినా ఫోన్ లు ఎత్తడంలేదు. విలేకర్లు వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్ చేసినా ఎత్తకుండా తప్పించుకుని తిరగడం బాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఇలాంటి అధికారుల పై ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వేణుగోపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :నేత్రదానపక్షోత్సవాల్లో విశేష ప్రతిభ కనపరిచి, ప్రజలను, విద్యార్థులను చైతన్యవంతం చేసిన కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నేతలను అధికారులు సత్కరించి, మెమెంటో అందించారు. సోమవారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ వి.సుజాత, ఏ.డి.యం. హెచ్.ఓ డా. షేక్ ఖాదర్ వలీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం శార్వాణి చేతుల మీదుగా పి. హెచ్.పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాలు కు శాలువ కప్పి, మెమెంటో అందజేశారు. జిల్లా పి హెచ్.పీ ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, నాయకులు నరసాపురం ప్రసాద్,రామదాసు ఉన్నారు.



పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలి



ప్రజాశక్తి-కావలి : దాదాపు పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఇఇ కార్యాలయ సూపరింటెండెంట్‌కు ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదికసభ్యులు మాట్లాడుతూ సుమారు పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 100 గ్రామాల ప్రజలకు, కావలి పట్టణంలోని వైకుంఠపురం, జనతాపేట, తదితర ప్రాంతాల ప్రజలకు అవసరమైన ఫ్లైఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ భవిష్యత్తులో ఇబ్బందులు లేని శాశ్వత పరిష్కారమైన ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం జరుగుతున్న ఉద్యమంలో తమకు మద్దతు నివ్వాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు ప్రజలను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, సిపిఐ రాష్ట్ర నాయకులు దామా అంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మినర్సు, సిఐటియు నాయకులు కృష్ణమోహన్ ఉన్నారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మధు అన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యాచ మధు మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 15వ తేదీ నుంచి ఎడగారు పంట మార్కెట్లోకి వస్తుంది. ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో ఆత్మకూరు సంగం మండలాల్లో పంట దిగుబడి అధికంగా ఉందన్నారు. రైతులను మోసం చేసే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జండ్ల అంకయ్య, టౌన్ నాయకులు ఎస్.కొండయ్య పాల్గొన్నారు.

అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం ఆత్మకూరులోని మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, వైసిపి కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి పులిమి వెంకట రమేష్ రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగ నియోజకవర్గ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, మున్సిపల్ విభాగ కన్వీనర్ చెరుకూరు కామేశ్వరయ్య, ఎంసీ ముజీబుల్లా, నాయకులు సురేంద్రరెడ్డి, జనార్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, తేడేటి మణి, కొండా చిన వెంకటేశ్వర్లు, ఇమామ్, సుబ్రహ్మణ్యంరెడ్డి, విష్ణు, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అపరాధ రుసుం లేకుండా పొగాకు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : అధికారికంగా పండించిన, అనధికారికంగా పండించిన పొగాకు అమ్మకానికి భారత వాణిజ్య పరిశ్రమల శాఖ అనుమతి ఇచ్చిందని పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. ఆదేశాల మేరకు పొగాకు బోర్డు అనుమతించిన పరిమితిలో 10శాతం అధిక ఉత్పత్తి వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సాధారణ సర్వీస్ ఛార్జీతోను, 11 నుండి 20శాతం అధిక ఉత్పత్తి వరకు సాధారణ సర్వీస్ ఛార్జీ 1శాతంతో పాటు అదనపు సర్వీస్ ఛార్జ్ 2శాతం, కిలోకి రూ.1 చొప్పున, 20శాతం పైన అధిక ఉత్పత్తి అమ్మకమునకు సాధారణ సర్వీస్‌ఛార్జ్ (1శాతం)తో పాటు అదనపు సర్వీస్‌ఛార్జ్ 3శాతం, కిలోకి రూ.1 అపరాధ రుసుము ఉంటుందని తెలియజేశారు. రైతులు వద్ద ఎంత అధిక పొగాకు ఉందో చూసుకొని ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే వాణిజ్య సరళిలో పెంచే నారుమడికి అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనియెడల పొగాకు బోర్డు చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని, అటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోని నారుమడి రైతులు వద్ద ఎవరు నారు కొనుకోలు చేయబడదని, వాణిజ్య సరళిలో నారు కొన్న రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని తెలియజేశారు.

'ఉపాధి'ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పిస్తున్నందున గ్రామీణ ప్రాంత ప్రజలందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. వేతనదారులందరూ పనులకు హాజరై కొలతల ప్రకారం పనిచేసి పూర్తి వేతనం రూ.307 ప్రతిరోజు పొందవచ్చని తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా..

- ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి వరికుంటపాడు : ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భోగ్యంవారిపల్లి జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బీహార్ నుంచి బ్రతుకుతెరువు నిమిత్తం కరెంటు స్తంభాలు ఏర్పాటు నిమిత్తం ఓ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తూ ఉన్నారు. పనిలో భాగంగా తిమ్మారెడ్డిపల్లి నుంచి వరికుంటపాటికి ట్రాక్టర్లో బయలుదేరిన రమేష్, బీర్ సింగ్ ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.

ఆస్తి తిరిగివ్వాలని వేధింపులు

ప్రజాశక్తి-కావలి : ఆస్తి రాసి ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేసి, మూడు సంవత్సరాల తర్వాత తమ తండ్రి సింగంశెట్టి వెంకట నారాయణ ఆస్తి తిరిగి ఇచ్చేయాలంటూ ఆర్‌డిఒకు ఫిర్యాదు చేసి వేధిస్తున్నారని కొడుకులు సింగంశెట్టి వెంకట మధుసూదన్, నాధమణి, కోడళ్ళు సింగంశెట్టి మంజూష, స్వాతి తెలిపారు. సోమవారం పట్టణంలోనే స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాన్నను తాము ఏ ఆరోగ్య సమస్యలున్నా చూసుకుంటామని తెలిపినా వినడం లేదని, కేవలం ఆస్తి కోసమే ఆయన ఇలా వేధిస్తున్నారని తమకు తమ బిడ్డలకు, ఏం జరిగినా తమ అన్న వెంకట రాజేష్, నాన్న వెంకటనారాయణ మాత్రమే కారకులవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా స్పందించి వాస్తవాలను విచారించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

యూరియా వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : బండారుపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో అధిక మోతాదులో యూరియా వినియోగం, ప్రకృతి వ్యవసాయం సిసిఆర్‌సి కార్డులపై మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, పిఎండిఎస్ కిట్లు ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. విఎఎ షేక్ బిబిజాన్, విఆర్‌ఒ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : బెడుసుపల్లి, అనంతసాగరం గ్రామాల్లో వ్యవసాయ అధికారిణి ఈ.శైలజ కుమారి ఆధ్వర్యంలో అధిక మోతాదులో యూరియా వాడకం అనర్థదాయకం అనే కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. బెడుసుపల్లి సర్పంచ్ బోయపాటి లక్ష్మీ, మెట్టుకూరు మనోజ్‌కుమార్ రెడ్డి, రాపూరు నాగరాజరెడ్డి, ఎపిసిఎన్‌ఎఫ్ సిబ్బంది పద్మ, శ్రావణి, తిరుపతయ్య, వెలుగు సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారిని కృష్ణవేణి, విఎఎలు కృష్ణవేణి, పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా నృత్యరూపక ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం పిఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో బ్యాంక్ ఆఫ్ ఇండియా 120వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్‌లో కావలి పట్టణం క్రిష్టియన్‌పేటలోని సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం.చంద్ర శేఖర్, చిన్నారులు, శివ తనుశ్రీ, వీక్షిక, భవిష్య, ద్రాక్షాయని, యషశ్రీ విద్య, క్రిష్ణ ప్రియ, మోక్తిక సాయిశ్రీ, దుర్గాపావని, ఖ్యాతి, సుగాత్రిక సాయిశ్రీ, దీక్షిత, అర్షియ, వైష్ణవి చేసిన నవదుర్గ ప్రత్యేక నృత్య రూపక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వై.ఓ.నందన్, నెల్లూరు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సి హెచ్ సౌజన్య, బ్యాంక్ ఆఫ్ ఇండియా జెనరల్ మేనేజర్ ఎప్ జి ఎం ఓ హైదరాబాద్ మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్ విజయవాడ జోన్ ఎం వి వి బంగార్రాజు, డిప్యూటీ జోనల్ ఆఫీసర్, విజయవాడ జోన్ నబ్విప్ మొహంతిలు మాట్లాడుతూ నవదుగ్గ నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను, నాట్య గురువు గంగపట్నం లిఖితను, మహిషాసురుని పాత్రలో నటించిన విశ్రాంత ఎస్‌బిఐ మేనేజర్ ఎం౦ంద్రశేఖర్‌లను అభినందించారు.

రేపు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో బుధవారం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (డబ్ల్యుటిపి)లో మోటార్ల నిర్వహణ పనుల దృష్ట్యా పట్టణ పరిధిలోని కొన్ని వార్డుల నందు అనగా 10వ తేదీ 4, 5, 6, 7, 8, 9, 10, 11, 13, 15, 16, 17, 18 వార్డులలో నీటి సరఫరా నిలుపుదల చేయడం జరుగునని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ప్రసాద్ తెలియజేశారు. పనులు పూర్తి అయిన వెంటనే తిరిగి మరుసటి రోజు నుండి 11వ తేదీ అనగా గురువారం నుండి నీటి సరఫరా యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు.

ఆక్వారంగం కుదేల్..

- ట్రంప్ సుంకాల ఫలితం
- అంతర్జాతీయ మార్కెట్ ధమాల్
- తీవ్రమైన నష్టాల్లో ఆక్వా రైతులు



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆక్వా రంగం ఇప్పుడు కుదేల్ అయింది. ఇప్పటికే కల్తీ ఆక్వా ఫీడ్, సీడ్‌తో ఇబ్బందులు పడుతుండగా, ధరలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షులు ట్రంప్ భారీగా సుంకాలు పెంచడంతో ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జిల్లాలో సాగుచేసే రొయ్యలు ప్రధానంగా అమెరికా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోంది. ఆ ఫలితంగా మంచి ధరలు వస్తాయి. ఇప్పుడు ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటికే పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టిన ఆక్వా రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం ఈ రంగాన్ని ఆదుకోకపోతే పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

ఆక్వా రంగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా ఇప్పుడు భారీగా తగ్గిపోయింది. ఒకప్పుడు 2 లక్షల ఎకరాల్లో సాగు చేస్తుండగా, ప్రస్తుతం 20 వేలకు పడిపోయింది. ఇందుకు అనేక కారణాలున్నాయి. స్కాంపీ, టైగర్, తోపాటు వెనామీ సాగు పెరిగి ఒకప్పుడు భారీగా ఆదాయం తెచ్చిపెట్టింది. ఇటీవల కాలంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వేసిన ఎగుమతి సుంకాలతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఆక్వా రైతుల పరిస్థితి తయారైంది. గతంలో మూడు శాతం ఉన్న సుంకం నేడు 50 శాతానికి పెరిగింది. దాంతో వ్యాపారులు రొయ్యల ధర తగ్గించేయడంతో ఆక్వా రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రస్తుతం తగ్గిన ధరల నేపథ్యంలో ఎకరాకు సుమారు రూ.40వేలు నష్టపోతున్నట్లు తెలిసింది. రొయ్యల ధరలు మరింత తగ్గడంతో ఆక్వా రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకూరు పేట మండలంలో గతంలో రొయ్యల సాగు 8వేల ఎకరాలు ఉండగా.. నేడు 4వేల నుంచి 4500 వేల ఎకరాలకు పడిపోయింది. చిన్న, సన్నకారు రైతులు పూర్తిగా ఆక్వా సాగుకు దూరమవుతున్నారు. ఆక్వా చెరువులకు అనుసంధానంగా సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, హేచరీలు, కోల్డ్ స్టోరేజీలు దెబ్బతింటున్నాయి. వీటన్నింటిపైనా ట్రంపు సుంకాల భారం కనిపిస్తోంది. మండలం నుంచి ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు, కొన్ని ప్రముఖ కంపెనీల ద్వారా ఇతర దేశాలకు రొయ్యల ఎగుమతులు జరుగుతున్నాయి. మండలంలో ఎక్కువగా ఐదెకరాలలోపు పండించే రైతులు, కౌలు రైతులే ఎక్కువగా ఉన్నారు. పెరిగిన ఎగుమతి సుంకాల నేపథ్యంలో ప్రస్తుతం వీరిది ఇదే పరిస్థితి కొనసాగితే తాము ఆక్వా సాగు చేయలేమని చెబుతున్నారు. పెద్ద రైతులకు కూడా తప్పని పరిస్థితి ఫీడ్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రొయ్యల ధరలు పతనమవుతున్నాయని ఆక్వారైతులు అంటున్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాల్సిన అవసరం ఉందని ఆక్వా రైతులు వాపోతున్నారు.

బాగా నష్టపోతున్నాం


శ్రీహరికోట ప్రసాద్, మైపాడు



ఆక్వా రైతులకు రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వం ఆదు కోవాలి. ఫీడ్, సీడ్, మందులు, విద్యుత్తు వంటి వాటిపై సబ్సిడీ ఇస్తేనే మళ్లీ పంట వేయగలం. లేకుంటే ఆక్వా రైతులందరూ సాగుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

సుంకాల ఫలితం అనుభవిస్తున్నాం..

బి కె సింగ్, రాముడుపాలెం



నేను 40 ఎకరాలు రొయ్యల సాగు చేస్తున్నాను. తగ్గిన ధరల నేపథ్యంలో ఒక సంవత్సరానికి నాకు ఎకరాకు రూ.60 వేల నుంచి రూ. 70 వేలు వరకు నష్టం వస్తుంది. ప్రమాదంగా రొయ్యలలో వైట్ కట్టు సమస్య రైతులను వేధిస్తుంది. పది ఎకరాల పైన సాగు చేస్తున్న రైతులపై ప్రభుత్వం విద్యుత్ భారం తగ్గించాలి. ఫీడ్, ధరలు అలానే ఉన్నాయి. రొయ్యల ధరలు తగ్గుముఖం పడడంతో మాకు కల్చర్ వెయ్యాలా లేదా అనే ఆలోచనలో ఉన్నాం. ట్రంప్ సుంకాలు ఫలితం అనుభవిస్తున్నాం.



మాట్లాడుతున్న ఎపి వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య

సాగుభూమికి పట్టాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా సోమవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామంలో ప్రభుత్వ ఇనాం మిగులు భూమిలో గత 25 సంవత్సరాలుగా సాగులో ఉన్న 180 కుటుంబాల పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామంలో సర్వే నెంబరు 148, 151-2, 161, 165-1లో దొడ్ల భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఇనాం సెటిల్మెంట్ సీలింగ్‌లో వదిలేసిన ప్రభుత్వ మిగులు భూమిలో గ్రామానికి చెందిన ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాల పేదలు 180మంది గత 25 సంవత్సరాలుగా చెట్టు పుట్ట కొట్టి సాగు చేసుకుని వరిపంట వేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు కూడా సాగు రాసే ఉన్నారు అయితే ఈ మధ్యకాలంలో గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఆ ఇనాం భూమికి వారసులము తామే అని, ఆ భూమిని మీరు వదిలేయాలని అధికారం ఉందని పేదలపై ఒత్తిడి తెస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. వాస్తవంగా ఆ భూమి ప్రభుత్వ భూమి కావున అధికారులు సర్వే చేసి సాగులో ఉన్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి హక్కు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం మండల కార్యదర్శి తలారి దేవదానం, అధ్యక్షులు మాస్ వెంకటేశ్వర్లు, ఆశాది శ్రీనివాసులు, పాల్గొన్నారు.

నేత్రదాతకు నివాళులు



ప్రజాశక్తి-కావలి : ప్రముఖ సంఘసేవకులు, శ్రీ సత్యసాయి మందిర నిర్వాహకులు, కర్నాటి సుబ్బారావు మరణానంతరం నేత్రదానం చేశారు. వారికి రెడ్ క్రాస్, అభయం, వాసవి క్లబ్ వనిత లెజెండ్స్ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభయం సేవా సంస్థ నిర్వాహకులు ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ, కర్నాటి సుబ్బారావు రక్తదాన, నేత్రదాన కార్యక్రమాలకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారు గతంలోనే నేత్రదాన వాగ్దాన పత్రాన్ని అందించారని, వారి కోరిక మేరకు అయన కార్నియాలను సేకరించామని తెలిపారు.

రూ.10వేల వేతనం ఇవ్వాలని వినతి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచా యతీ కార్మికులు పిడబ్ల్యూఎస్ ఎలక్ట్రీషన్ కార్మికులకు ఇచ్చిన జిఒ నెంబర్ ప్రకారం రూ.10వేల వేతనం ఇవ్వాలని ఆత్మకూరు డిడిఒకు సిఐటి యు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్మికులతో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామ పంచాయతీ బిట్-1లో జరుగు స్వామిత్వ సమీక్ష సమావేశపు హాజరైన ఆయనకు వినతిని అందజేసి ఎదుర్కొంటున్న సమస్యలను వివరించామన్నారు. మేజర్ గ్రామపంచాయతీలో సారిశుధ్య కార్మికలు, పి.డబ్ల్యు.ఎస్. కార్మికులు ఎలక్ట్రిషియన్ లుగా విధులు నిర్వహించుచున్నారని తెలిపారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయని ఈ జీతాలలో తమ కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారుతున్నాయని, తమ సిబ్బంది జీతం మంజూరు ఉత్తర్వులలో విధంగా తమకు జీతాలు పెంచి న్యాయం చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం : గ్రామ పంచాయతీలో ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అనంతసాగరంలో పంచాయితీ నీళ్ళు ఎర్రగా వస్తున్నాయని, నీళ్ళలో బ్లీచింగ్ వేయాలన్నారు. పంచాయతీలో శుభ్రమైన నీరు సరఫరా చేయాలన్నారు. గ్రామంలో విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పారిశుధ్యం చర్యలు మెరుగు పరిచి అనంతసాగరం, సంజీవనగరం గ్రామలోనీ విధులలో బ్లీచింగ్ చల్లాలని కోరారు. అలాగే సంజీవ నగరం గ్రామంలోని విధులలో, అనంతసాగరం సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న కాలనీ, బీసీ కాలనీ, పూసల కాలని లలో సిమెంట్ రోడ్లు నిర్మించాలన్నారు. ఎస్‌టి కాలనీలో మంచి నీటి సమస్య ఎక్కువగా ఉన్నదని మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.జక్రయ్య, తిరుపతి నాయుడు, నరసింహులు, సందాని, వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందాలను అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ముత్తుకూరు

పరిశ్రమల యాజమాన్యాలకు, ప్రజలకు మధ్య ప్యాకేజీ చెల్లింపులపై అగ్రిమెంటుతోపాటు ఒప్పందాలు జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ అమలు చేసే అధికారులు ఎక్కడున్నారని మండల సిపిఎం ప్రశ్నించింది. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారు లకు అసంపూర్తిగా నిలిచి ఉన్న నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ పంపిణీ చేయడం, పొల్యూటర్ పే ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని సిపిఎం నాయకులు అందజేశారు. బ్యాలెన్స్ ప్యాకేజీ రూ.18050, ప్రతి కుటుంబానికి నెలకు రూ.2500, బస్తా బియ్యం ఇవ్వాలని వినతి పత్రంలో తెలియజేశారు. ఈ రెండు డిమాండ్ల పైన సిపిఎం ఆధ్వర్యంలో చేసిన ఆందోళన కార్యక్రమాలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. థర్మల్ కేంద్రాలతో పాటు ఆయిల్ ఉత్పత్తి కర్మాగారాల మధ్య చేసుకున్న ఒప్పందాల పట్టణాలను ప్రభుత్వ అధికారులకు ఇచ్చామని చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. సిపిఎం అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ఉప తహశీల్దారు రాజేష్ స్పందించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సిపిఎం నాయకులు నక్కారాధయ్య, దుంపల ఏడుకొండలు, బ్రహ్మదేవి మోహన్ రావు, పట్టపు జయరామయ్య, పెదకాల శీనయ్య, మన్నెపద్మమ్మ, ఈపూరు ఉమా వెంకటేశ్వర్లు, పెద్దపూడి వెంకయ్య, ఎస్.కె.సలాం, యానాదయ్య, దాసరి అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



జంగిల్ క్లియరెన్స్ చేయాలని వినతి

ప్రజాశక్తి-ముత్తుకూరు

పిడతాపోలూరు పంచాయతీ కట్టరాయి కట్ట చెరువు ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించి ప్రమాదాలను నివారించాలని చేపట్టాలని సిపిఎం మండల కమిటీ ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణికి వినపత్రం అందజేసింది. ఈ చెట్లు రోడ్డును కమ్మి వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పార్టీ నాయకులు అధికారులకు వివరించారు. ఈ చెరువు కట్ట మీదగా ముసునూరుపాలెం జెడ్‌పి హైస్కూల్‌కు విద్యార్థిని విద్యార్థులు ద్విచక్ర వాహనాల పైన వెళ్లాల్సి ఉంటుందని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు దృష్టి పెట్టి పనులు చేపట్టాలని మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంకయ్య ఎంపిడిఒను కోరారు. తక్షణమే ఎంపిడిఒ స్పందించారు. జంగిల్ క్లియరెన్స్ పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, ముత్తుకూరు సిపిఎం నాయకులు నక్కా రాధయ్య, బ్రహ్మదేవి మోహన్ రావు, నెల్లూరు వెంకటేశ్వర్లు, ఎస్ కే సలాం, దుంపల ఏడుకొండలు, కనపర్తి శీనయ్య, కోలగట్ల యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వీరుడు సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-ముత్తుకూరు


సిపిఎం పార్టీలో కేంద్ర బిందువుగా పనిచేసిన సీతారాం ఏచూరి ఉద్యమ వీరుడని జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం శ్రామిక భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ కార్యక్రమాన్ని పార్టీ నాయకత్వం నిర్వహించింది. ఈ సందర్భంగా వర్ధంతి సభను ఉద్దేశించి మూలి వెంగయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి దేశ స్థాయిలో ఏచూరి పేరు గడించాలని ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీతో పాటు యావత్ ప్రపంచానికి తీరని లోటు అన్నారు. చట్టసభల్లో పేదల కోసం అనేక సమస్యలపైన పోరాటం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పులిగండ్ల శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, పార్టీ నాయకులు నక్కరాదయ్య, పట్టపు జయరామయ్య, దుంపలు ఏడుకొండలు, నక్క శ్యాంప్రసాద్, కల్లూరి నాగరాజు, బ్రహ్మదేవి మోహన్‌రావు, పెద్దపూడి వెంకయ్య, సలాం, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మూలి వెంగయ్య

మహిమలూరులో గురుపూజోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



భావి భారతావనికి ఉపాధ్యాయులే రూపకర్తలని మహిమలూరు జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సోమవరపు భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మహిమలూరు గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని అటువంటి గొప్పవ్యక్తులను స్మరించుకుంటూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీ టీచర్స్ డే దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజలందరూ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.నరసింగరావు, బి.శివప్రసాద్‌రావు, పి.రవినాయుడు, సిహెచ్.బాలకోటేశ్వర రావు, పి.అనిల్‌కుమార్, ఎస్.కె.అప్రోజ్, ఎస్‌కె.షఫీ, సిహెచ్.శ్యామల, కె.శైలజా, టి.అరుణ శ్రీ, అల్లం మాధవి, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సోమవారం ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ఎంఇఒలు గుత్తి కొండయ్య, సిహెచ్ రమణయ్య మండలంలోని 170 మంది ఉపాధ్యాయులు ఉండగా అందులో 15మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికవడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో, పూల బొకేలతో సర్టిఫికెట్లతో సన్మానించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - ఉదయగిరి



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న యుటిఎఫ్ గాజుల రంతుజాని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి ఘనంగా సన్మానం చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో అరుదైన వికసించే ఉపాధ్యాయులలో జిల్లా ఉత్తమ అవార్డు గాజుల రంతుజాని అందుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. ఆయన మరెన్నో ఉన్నతి శిఖరాలు చేరుకుంటూ ఈ ప్రాంతానికి విద్యార్థులకు చక్కటి మార్గదర్శకాలు అందిస్తూ ముందుకు సాగాలని ఆశాభవం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మున్నా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహన మిత్ర ద్వారా రూ.25వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికీ వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలను మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ బస్సులు కల్పించిందని, ఈ పథకానికి తాము వ్యతిరేకం కాదని తెలిపారు. అదే క్రమంలో ఈ పథకం నష్టపోతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వం సహకారం అందించాలని వాహన మిత్ర పథకం కింద 25 వేల రూపాయలు ఇచ్చి ఆటో కార్మికుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వం వాహనాల ఎఫ్ సి పక్రయను ప్రయివేటు వారికి అప్పగించిందని, అప్పుడు సిఐటియు



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆ ప్రక్రియ ప్రవేటుకి ఇవ్వడం ఆపుదల చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎఫ్ సి చేసే ప్రక్రియను మరల ప్రయివేటు వారికి అప్పగించిందన్నారు . ఈ ఎఫ్ సి టెస్టింగ్ సెంటర్ ను ముత్తుకూరు మండలం, కప్పలదొరువు వద్ద ఏర్పాటు చేయగా వారి నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయన్నారు . ఏ రోజు చలానా ఆరోజు మాత్రమే పనిచే స్తుంది ఆ సమయానికి వాహనదారుడు రాలేకపోతే మరల బుక్ చేసుకోవాలని దీనివలన వాహనాలను నష్టపోతారని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి వాహనదారుడు టెస్టింగ్ సెంటర్ కి వెళ్ళలేకపోతే అది రద్దు అవుతుంది మరలా స్లాట్ బుక్ చేసుకుని ఎఫ్సీ కోసం వాహనాలు సుదూర ప్రాంతానికి రావాల్సి ఉంటుందన్నారు. సీతారాంపురం మండలం, కందుకూరు నియోజకవర్గం, రాపూరు దూర ప్రాంతాల నుండి రావడం ప్రయాణ భారం అవుతుందని తెలిపారు. వాహన నిబంధనలు కఠినంగా ఉన్నందున వెంటనే పాత పద్ధతి ప్రకారం వాహనాలు ఎఫ్సీలను ఆర్టీఓ కార్యాలయం వద్ద నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు రాధయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు మాల్యాద్రి, సునీల్, రాహుల్, నాగరాజు, శ్రీనాథ్, మాధవ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని అధికారులను పౌర సంస్థలను ప్రజా ప్రతినిధులను లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి కోరారు. జాతీయ అక్షరాస్యత దినం సమాజంలో బాల కార్మికులుపెరుగుతున్నా రనిదీనికొరకుపౌర సంస్థ లు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని పేర్కొన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిం చడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉంది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాలబాలికలను హోటల్లో గానీ ఫ్యాక్టరీలో గానీ షాపుల్లో గానీ పనిచేయించుకోవడం నేరమన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపైఉందన్నారు. దాని కోసం మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.

క్యాస్ట్ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరుమండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు, విఆర్ఎ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి క్యాస్ట్ సర్వే నిర్వహిస్తు న్నారని, దీనికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోవూరు తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వ హిస్తున్న ఈ క్యాస్ట్ సర్వే ప్రజలకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ సంబంధించిన క్యాస్ట్ సర్వేను నిశితంగా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా రానున్న రోజుల్లో క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం సచివాలయానికి వెళితే అప్పటికప్పుడే వాటిని డౌన్లోడ్ చేసి ప్రజలకు అందజే యడం జరుగు తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరిం చాలన్నారు.

డాక్టర్ 'గరికిపాటి'కి నివాళులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

డాక్టర్ గరికిపాటి రాజారావు 62వ వర్ధంతి సందర్భంగా దామరమడుగు గ్రామం సెంటర్లో ఆయన చిత్రపటానికి సోమవారం ప్రజానాట్యా మండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాఉపాధ్యక్షులు చలంచర్ల వెంకటరత్త య్య మాట్లాడుతూ రాజారావు మద్రాస్ నగరంలో వైద్య విద్య అభ్యసి



నివాళి అర్పిస్తున్న దృశ్యం

స్తున్నప్పుడు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రా రెడ్డి పరిచయం ఏర్పడింది. ఇరువురికి కళలు పట్ల ఆసక్తి ఉండటంతో ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులుగా కలిసి పనిచేశారు. సినిమా రంగంలో కొంతమంది కళాకారులను కూడ కట్టి ప్రజా ఉద్యమాలకు,ప్రజా సమస్యలసాధనకు ,,మాభూమి,, నాటకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో అనేక కళారూపాల ద్వారా ప్రజలకు చేరువ య్యారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని జాతీయ స్థాయిలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ ఏర్ప డింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్నీ రాజారావు వర్ధంతిని జరపాలని ప ట్టణ కేంద్రంలో కార్యక్రమం చేయడం జరిగిం దన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు కన్నయ్య, ముని స్వామి, నారాయణ, సురేష్, మస్తాన య్య, కృష్ణ, వారధి రమణయ్య, శేషయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను వెంటనే లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరుతూ, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య జెసి కార్తీక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు సబ్సిడీ రుణాలు అందజేస్తుందని తెలిపారు. రుణాల పొందేందుకు ఇప్పటికే అర్హులు ఆన్లైన్లో దరఖాస్తు చేశారని తెలిపారు. అధికారులు, బ్యాంకర్లు కలసి అర్హుల జాబితాను ఎంపిక చేసి ప్రకటించాలని తెలిపారు. ఇప్పటికే నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ అర్హుల జాబితా ప్రకటన చేయలేదని తెలిపారు. తక్షణమే జాబితా ప్రకటన చేసి, లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.

రమేష్ నాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి-ఎఎస్ పేట: అనుమసముద్రంపేట టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడును ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించిన సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు పలువురు హసనాపురంలోని ఆయన స్వగృహానికి వెళ్ళి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా డైరెక్టర్ పదవి పొందిన రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ స్థానాన్ని తనపై నమ్మకంతో అప్పగించడం తన రాజకీయ జీవితంలో మరచిపోలేని క్షణం అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఖాదర్భాషా, పలువురు సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

'అన్నదాత పోరు' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-దుత్తలూరు:అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ ఇన్ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎరువుల కొరత బ్లాక్ మార్కెట్పై అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మంగళవారం ఉదయం 10 గంటలకు కావలి ఆర్డిఒ ఆఫీసుకు దుత్తలూరు మండలంలోని 17 పంచాయతీల వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నేడు టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-సంగం: జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపికలు జరుగుతున్నాయని ఏపి టెన్నికాయిట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి వి రమణయ్య ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుతో సంగంలోని జిబికెఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో హాజరుకావాలన్నారు.

సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

పడుగుపాడు సహకార పరపతి సంఘం సేవలను రైతులు పూర్తిస్థా యిలో సద్విని యోగం చేసుకోవాలని పడుగు పాడు సహకార సొసైటీ ఛైర్మన్ నాగారెడ్డి శ్యామ్ సుందర్రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న సొసైటీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సొసైటీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గోవర్ధన్రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఎన్. జయప్రకాష్, ఎన్. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్ర సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

:రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన స్వమిత్ర సర్వేపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం, ఇనమడుగు గ్రామ సచివాల యంలో ఈ సర్వేకు సంబంధించి మండలం లోని అన్ని గ్రామాలకు సంబంధించిన సర్వేయర్లకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సోమవారం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ ఈ సర్వేను ఏ విధంగా చేపట్టాలి.. అనంతరం వాటిని ఏ విధంగా యాప్లో నమోదు చేయాలనే అంశాలపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి దగదర్తి:ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం సాధ్యపడుతుందని మోడల్ మండల టీం లీడర్ హరి చందన్ అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర స్టాల్ ఏర్పాటు చేసి వంకాయలు, బెండకాయలు, గోంగూర ఆకుకూరలు డ్రాగన్ ఫ్రూట్స్ తదితర కూరగాయలను అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో జగపతి, సౌజన్య, ఏడుకొండలు, పవిత్ర, మాల్యాద్రి, కిరణ్, మమత, సుకన్య, నరేష్, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-దుత్తలూరు: మండలంలోని వెంకటంపేట రైతు సేవా కేంద్రంలో రైతులకు అధిక మోతాదులో యూరియా వినియోగంపై సదస్సు ఏర్పాటు చేసి అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే మొదట మనం పిఎండిఎస్ ప్రిమన్సూన్ డ్రై సోయింగ్ 30రకాల ధాన్యాలతో మన భూమిలో చల్లుకున్న ట్లయితే 365 రోజులు భూమిని కప్పి ఉంచి నేలలో పోషక విలువలు పెంచుకోవచ్చన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తలుపూరీపాడు, సంగం గ్రామాలలో అధిక యూరియా వాడటం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం 8వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు 224పొగాకు బేళ్లను వేలానికి తీసుకురాగా వీటిలో 179బేళ్లను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 42బేళ్లను తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్ఎస్ 01ఎన్ బి 28,ఆర్టీ 01సి ఆర్ 12 ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 03బేళ్లను వేలానికి అనుమతించలేదన్నారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.315కాగా కనిష్ఠ ధర రూ.120 సగటు ధర రూ.202.18 ఈ వేలంలో 9మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

యూరియా వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-కోవూరు: వ్యవసాయం సాగుచేసే రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని దీని వలన సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా చీడపీడలు అధికంగాసోకే అవకాశం ఉండదని వ్యవసాయ సహాయ సంచాలకులు అనిత అన్నారు. మండలంలోని ఇనమడుగు గ్రామంలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు క శ్యాణి, రైతులు ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అధిక యూరియా వినియోగం అనర్థదాయకమని మండల వ్యవసాయ శాఖ అధికారి వి వి శిరీష రాణి సూచించారు. సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రావూరి కండ్రిగ, వరిగొండ 1 గ్రామాలలో యూరియా వాడకం పై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శిరీష రాణి మాట్లాడుతూ అధిక యూరియా వాడకం అనర్థదాయకమని, అధిక యూరియా వాడకం వలన చీడపీడలు ఎక్కువగా ఆకర్షింపబడతాయని తెలిపారు.

పర్యాటకులతో పోటెత్తిన కోడూరు తీరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కొత్తకోడూరు సముద్రతీ రం సోమవారం పర్యాటకులతో పోటెత్తింది. దేశ నలు మూలల నుంచి అసంఖ్యాకంగా తరలొచ్చిన సందర్శకులతో "ఇసుక వేస్తే రాలనంత" చందంగా కోడూరు తీ రంలో పరిస్థితి కనిపించింది. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ వీరేంద్ర బాబు తీరం వెంబడి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, స్వయంగా విజిల్స్ వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయడం గమనార్హం. మామూలుగా ఆదివారాలు, పర్వది నాలలో జిల్లా నలుమూలల నుంచి కోడూరు తీరానికి ప్రజలు తరలి రావడం సహజం.